ప్రజాశక్తి

శుక్రవారం 7 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఎండ సెగలు

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెరిగిన వేడిగాలులు
- నేడు గుంటూరు జిల్లాలోని 8 మండలాల్లో వడగాల్పులు
- పల్నాడులో రేపటి నుంచి పెరగనున్న తీవ్రత
- క్రమంగా 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేసవి తీవ్రత పెరుగుతోంది. వేడిగాలులు ప్రారంభమయ్యాయి. ఉష్ణోగ్రత క్రమంగా 40 డిగ్రీలకు చేరుతోంది. ఈ ఏడాది ముందుగానే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటోందని ప్రజలు కంగారు పడుతున్నారు. గురువారం జిల్లాలోని తాడేపల్లిలో అత్యధికంగా 38.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. శుక్రవారం గుంటూరు జిల్లాలో 8 మండలాలు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఐదు మండలాల్లో వడగాల్పులు వీస్తాయని, గరిష్టంగా 39.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

రాష్ట్ర వాతావరణశాఖ గురువారం వెల్లడించిన వివరాలు ప్రకారం ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో 38.5 నుంచి 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శుక్రవారం తెనాలి, చేబ్రోలులో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందని, వట్టిచెరుకూరు, కాకుమను, కొల్లిపర, పెదనందిపాడు, పొన్నూరు, ప్రత్తిపాడు తదితర మండలాల్లో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందని, మిగతా మండలాల్లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం మంగళగిరి, తాడికొండ, తాడేపల్లి, తుళ్లూరు, మేడికొండూరు తదితర మండలాల్లో 39 నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంది. బాపట్ల జిల్లాలోని చీరాల, బాపట్ల నియోజకవర్గాల్లోనూ 39 డిగ్రీల నుంచి 40 వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పల్నాడు జిల్లాలోని శనివారం నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, మాచవరం, పెదకూరపాడు తదితర మండలాల్లో గరిష్టంగా 39 నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. మార్చి మొదటి వారంలోనే వేసవి తీవ్రత పెరుగుతోంది.

మధ్యాహ్న సమయంలో ఇంటికి వెళ్లి తిరిగి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఎండ వేడికి తాళలేక ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు అమలు చేస్తారని అధికారులు తెలిపారు. వేడిగాలులు పెరుగుతున్నందు వల్ల షుగర్, బిపి, గుండెనొప్పి వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగవద్దని వాతావరణ శాఖ సూచించింది. వేసవి తీవ్రతతో మధ్యాహ్న సమయంలో బయటకు రావడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. శీతపానియాలు, ఐస్‌క్రీమ్ పార్లర్‌లకు గిరాకీ పెరుగుతోంది. పగటి సమయంలో ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల రాత్రి వేళ 10 గంటల వరకు వేడిగాలుల ప్రభావం ఉంటోంది. ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. శివరాత్రి తరువాత వేడిగాలులు ప్రభావం క్రమంగా పెరుగుదల కన్పిస్తోంది. అయితే వేకువ జామున ఐదు గంటల నుంచి ఆరు గంటల మధ్యలో చలి వాతావరణం ఉంటున్నా ఉదయం 10 గంటల కల్లా వేడి గాలులు ప్రారంభం అవుతోంది.

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య, వేదికపై గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

ప్రజా సమస్యలపై 20 నుండి ధర్నాలు

- ప్రజాస్వామ్య విలువలు, సంక్షేమానికి ప్రభుత్వాల తూట్లు
- సూపర్-6, ఇతర హామీలను విస్మరించి మోసం
- వరికపూడిసెల ప్రాజెక్టు పనులను చేపట్టాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సంక్షేమానికి, ప్రజాస్వామ్య విలువలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు అధ్యక్షత వహించగా కృష్ణయ్య మాట్లాడుతూ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు, పంటలకు మద్దతు ధర, రైతుల ఆదాయం రెట్టింపు అంటూ హామీలు గుప్పించిన మోడీ ఇప్పుడు వాటిని నెరవేర్చకపోగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి మతం పేరిట ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని ▶ 2లో

యానిమేటర్లతో బలవంతపు కొనుగోళ్లు ఆపాలి : సిఐటియు 8లో

నాడు శిబిరాల వద్దకొచ్చి హామీలు.. నేడు నిర్లక్ష్యం..

సమస్యల పరిష్కారం కోసం 10న విజయవాడలో అంగన్వాడీల ధర్నా

మాట్లాడుతున్న ఎవిఎన్ కుమారి

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీల జీతాల పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారాన్ని కోరుతూ 10వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర ధర్నాను జయప్రదం చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు ఎవిఎన్ కుమారి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎ.శ్రీవాసవి అధ్యక్షతన గురువారం జరిగిన జిల్లా సమావేశంలో కుమారి మాట్లాడుతూ 2023 డిసెంబర్‌లో అంగన్వాడీలు 42 రోజులపాటు రాష్ట్ర వ్యాప్త సమ్మె నిర్వహించారని, ఆ సమయంలో అప్పటి ప్రతిపక్షంగా ఉన్న ప్రస్తుత అధికార కూటమి నాయకులు సమ్మె శిబిరాలకు వచ్చి మద్దతు ఇచ్చారని, తాము అధికారంలోకి వస్తే జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినా ఇంతవరకు అంగన్వాడీల జీతాలు పెంపుదల విషయంపై ప్రభుత్వం స్పందించట్లేదన్నారు. ఈ కాలంలో అనేకసార్లు అధికారులు, మంత్రులను, ముఖ్యమంత్రిని కూడా కలిసి జీతాలు పెంపుదల గురించి విన్నవించినా ప్రభుత్వం చర్యలు చేపట్టట్లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో అంగన్వాడీల జీతాలు, బిల్లుల పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర, జిల్లా అధికారులకూ వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కాని దృష్ట్యా ఆందోళనకు పూనుకుంటున్నామని, జిల్లాలోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అందరూ రాష్ట్ర ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు ఎం.ఆదిలక్ష్మి, ఐ.గౌతమి, వై.రమణ పాల్గొన్నారు.

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.22 (శుక్రవారం - సాయంత్రం)

సహర్ : 5.05 (శనివారం - ఉదయం)

నందివెలుగు బ్రిడ్జి పనులకు త్వరలో మోక్షం 2లో

శంకర్ విలాస్ ఆర్‌ఒబికి

భూసేకరణను వేగవంతం చేయాలి

వివిధ శాఖల అధికారులతో సమీక్షలో కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని శంకర్ విలాస్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు చేపట్టడానికి సంబంధించి స్టేక్ హోల్డర్లతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి కలెక్టరేట్‌లో గురువారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆర్అండ్‌బి ఎస్ఇ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి టెండర్‌ను శుక్రవారం విడుదల చేస్తామని, వచ్చేనెల 15వ తేది నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, మే మొదటి వారంలో సంబంధిత ఏజెన్సీ ద్వారా నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా బ్రిడ్జ్ పోర్షన్ ప్రాంతంలో పనులు చేపట్టేందుకు అక్కడ సైట్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వాటర్ పైపు లైన్లు, టెలిఫోన్, ఎలక్ట్రికల్ కేబుళ్లు, డ్రెయినేజ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్ల పనులనూ పూర్తి చేయాలన్నారు. బ్రిడ్జ్ నిర్మాణ సందర్భంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ మళ్లింపు పనులను పర్యవేక్షించాలన్నారు. శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఇరువైపుల వున్న బ్రాడీపేట, అరండల్‌పేట ప్రాంతంలో నిర్దేశించిన మేరకు సైట్ క్లియరెన్స్‌కు చర్యలు

తీసుకోవాలని, మే నెలాఖరుకు సైట్ క్లియరెన్స్ పనులన్నీ పూర్తి చేసి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలు కల్పించాలని, స్టేక్ హెల్డర్లు అయిన టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్, గుంటూరు నగరపాలక సంస్థ, పోలీస్, రైల్వే, ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో ట్రాఫిక్ డీఎస్పీ రమేష్, జిఎంసి సూపరింటెండెంట్ ఇంజినీర్ నాగమహేశ్వరరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ సూరజ్ కుమార్, ఎపిసిపిడిసిఎల్ ఇఇ శ్రీనివాసరాజు, సిఇ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్

- భూరీసర్వే, సిటిజెన్ మ్యాపింగ్ పనుల పరిశీలన
- తప్పులేమీ లేకుండా భూ రికార్డులు రూపొందించాలని ఆదేశం

2లో

ఆరోగ్య కార్యదర్శులపై పనిభారం తగ్గించాలి

డిఎంహెచ్ఒ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ఆరోగ్య కార్యదర్శులు, నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

నగర, గ్రామ ఆరోగ్య కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు కార్యదర్శులతో కలిసి గురువారం డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం డిఎంహెచ్ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు పని భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి రావాల్సిన పదోన్నతులు, బకాయిలు ఇంత వరకూ ఇవ్వలేదని, ఎవిడి అలవెన్స్ వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు వారికి కేటాయించిన సచివాలయ పరిధిలో సుమారు 32 రకాలైన ఆరోగ్య సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్ని పట్టిపీడిస్తున్న డెంగీ, చికెన్‌గునియా, మలేరియా, డయేరియా, కామెర్లు మొదలగు వ్యాధులను అరికట్టడంలో పూర్తి సహకారాన్ని అందించాల్సి ఉందన్నారు. కానీ కొందరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మండల అధికారులు సంబంధం లేని వర్క్‌ఫ్రం హోం, మిస్సింగ్ సిటిజన్, 0-6 వయస్సు గల పిల్లల ఆధార్ కార్డుల సర్వే, ఎంఎస్‌ఎంఇ సర్వే, జియోట్యాగింగ్ వంటి ఇతర పనులు అప్పగిస్తూ పనిభారం పెంచుతున్నారన్నారు. వారికి సంబంధం లేని పనులు కేటాయించొద్దని వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎంటి.కృష్ణబాబు స్పష్టం చేసినా కేటాయిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా సంబంధం లేని విధుల నుండి వారిని తప్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కెఎన్.సుకుమార్, నగర అధ్యక్షులు ఎస్‌పిఎస్ సూరి, రాజునాయక్ పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న తహశీల్దార్, కమిషనర్

జగనన్న కాలనీలో స్థల లబ్ధిదారుల పున: పరిశీలనపై సమీక్ష

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న కాలనీలలో నివేసన స్థలాలు పొందిన లబ్ధిదారుల పున:పరిశీలన ప్రక్రియ వేగవంతంపై విఆర్‌ఒలతో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ గురువారం సమీక్షించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హాలులో జరిగిన సమావేశంలో ప్రభుత్వం నిర్దేశించిన యాప్ పై అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలో 20 వేలు, రూరల్ పరిధిలో మూడు వేల లబ్ధిదారులకు రీ వెరిఫికేషన్ జరగనుందని, వారి అర్హత ప్రమాణాలు, ప్రభుత్వం కేటాయించిన నివేసన స్థలంలో లబ్ధిదారులు గృహ నిర్మాణం చేపట్టారా? ఖాళీగా ఉంచారా? అనే వివరాలతో పున: పరిశీలన ఉంటుందని చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక నేరాల్లో బాధితులకు న్యాయం చేయండి : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజల నుంచి వివిధ రూపాల్లో సొమ్ములు వసూలు చేసి తరువాత పలాయనం చిత్తగిస్తున్న ఆర్థిక నేరగాళ్ల బాధితులకు ప్రభుత్వం వెంటనే తగిన న్యాయం చేయాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. ఇటీవల జరిగిన సాయిసాధన చిట్ ఫండ్ కంపెనీ బోర్డు తిప్పేసిన నేపథ్యంలో జీరో అవర్‌లో ఆర్థిక నేరాల అంశాన్ని ఎమ్మెల్యే లేవనెత్తారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు తమ పిల్లల ఉన్నత విద్య కోసం, ఇంటి నిర్మాణం, వివాహాలు, ఇతర అవసరాల కోసం తమ డబ్బును మోసగాళ్ల చేతిలో చిట్టీలు, స్కీంల రూపంలో పెట్టి మోసపోతున్నారని చెప్పారు. దీనివల్ల ప్రజలు ఆర్థికంగా నష్ట పోవటమే కాకుండా, కొన్నిసార్లు బలవన్మరానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్రంలో కొన్ని చిట్ ఫండ్ కంపెనీలు బోర్డు తిప్పేయటం, చేబదులుగా రుణం తీసుకొని ఐపీ పెట్టటమే కాకుండా రైతుల వద్ద ధాన్యం, మిర్చి వంటివి కొనుగోలు చేసే వ్యాపారాలు కూడా డబ్బులు చెల్లించకుండా ఉడాయించటం లాంటి ఘటనలు సర్వసాధారణం అయ్యాయని చెప్పారు. దీనికి అడ్డుకట్ట వేయటానికి ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఆర్థిక నేరాల కేసులు త్వరితగతిన పరిష్కరించటానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, వారిని అరెస్టు చేసి ఆస్తులను జప్తు చేయాలని కోరారు.

వడ్లమూడిలో ఘనంగా రథోత్సవం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని వడ్లమూడిలో శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి రథోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దేవస్థానము కమిటీ తరపున పురాతన నిర్మాణమైన దేవస్థానాన్ని గోళ్ళమూడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పునర్నిర్మాణంతోపాటు రంగులతో అలంకరణ జరిగిన సందర్భం వేడుకలు ఆనందోత్సాహాలుతో జరిగాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.నరసింహారావు తెలిపారు. దేవస్థానము ధర్మకర్తలుగా గోళ్లమూడి అమర్‌చంద్, వాసిరెడ్డి గణపతిరావు వ్యవహరించగా ప్రజలు భారీగా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 20 నుండి ధర్నాలు

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రాష్ట్రంలోనూ సూపర్-6 అంటూ హామీలిచ్చిన కూటమి ప్రభ్వుత్వం ఇప్పుడు అమలు చేయలేక పోతున్నామని ప్రకటించడం సిగ్గు చేటన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతులు ఎదురు చూపులు చూస్తున్నారని, మిర్చికి మద్దతు ధర రూ.25 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం బాగుపడాలంటే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తేవాలని అన్నారు. పల్నాడు జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన 23 వేల అర్జీల విషయంలో కాలయాపన వీడి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్రలు చేస్తామని ఈనెల 20వ తేదీ నుండి కలెక్టరేట్లు, ఆర్‌డిఒ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ ధరల పెరుగుదలకు కారణం ప్రభుత్వాల విధానాలేనన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పల్నాడు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, వరికపూడిసెల ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మిర్చి అమ్ముకునేందుకు పల్నాడు రైతులు గుంటూరు వరకు వెళ్లాల్సినందున రవాణా ఖర్చులు అధికమవుతున్నాయని, మాచర్లలో మిర్చి యార్డు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సరిగా కల్పించని కారణంగా కూలీలు వలసెళు తున్నారని, ఈ క్రమంలో ప్రమాదాల బారిన పడి ఆరుగురు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని, రాజకీయ లబ్ధికోసం ఇష్టానుసారంగా పేర్లను మారిస్తే సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : మండలంలోని చిన్నకొండ్రుపాడు జెడ్‌పి పాఠశాల పదో తరగతి విద్యార్థులకు విశ్వయోగి విశ్వంజీ 81వ పుట్టిన రోజు సందర్భంగా పరీక్ష సామగ్రిని డిఎల్‌పిఒ కె.శ్రీనివాసరావు ద్వారా గురువారం అందించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి జి.రవికుమార్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పోతురాజు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అసమానతలు తగ్గించడానికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : మహిళలు బహుముఖ ప్రజ్ఞావంతులని, సమాజంలో లింగ వివక్షతకు తావులేదని, అసమానతలు తగ్గించడానికి అందరూ కృషి చేయాలని ప్రభుత్వం ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ అన్నారు. లాంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన మహిళా దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారదాదేవి, మహిళా రక్షణ సెల్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.మణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా రాజశేఖర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు వెనుకబడిన తరగతులుగా ఉన్న వారిలో కూడా ఆర్థిక పరిపుష్టి పెరిగిందని, ఇందుకు మహిళలు ఎంతో శ్రమించారని చెప్పారు. అందరితో సమానంగా జీవించాలన్న లక్ష్యం ప్రతి ఒక్కరిలో వస్తోందని, ఈ దిశగా మహిళలు కృషి బాగుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళా రైతులు, అభ్యుదయ రైతులను సన్మానించారు. మర్రి నవ్య (పార్వతీపురం), వేమగిరి అన్నపూర్ణ (తూర్పుగోదావరి), కిలారి జయమ్మ (అచ్చంపేట), గుళ్లపల్లి సుజాత (సంతపేట), కె.యువరాణి (తిరుపతి), నారా నాగలక్ష్మీ (శ్రీసత్యసాయి) సత్కారం పొందిన వారిలో ఉన్నారు.

నందివెలుగు బ్రిడ్జి పనులకు త్వరలో మోక్షం

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు-నందివెలుగు రోడ్డులో 2018లో ప్రారంభించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఇప్పటికి పూర్తి కాలేదు. మొత్తం రూ.31 కోట్ల అంచనాలతో 2018లో నిర్మాణ పనులు ప్రారంభం కాగా 2020 వరకు పనులు జరిగాయి. కాంట్రాక్టరుకు గత ప్రభుత్వం నిధులు చెల్లించకపోవడంతో 2020 మార్చిలో పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టరుకు రూ.20 కోట్ల వరకు చెల్లిస్తే పనులు ప్రారంభించవచ్చునని గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు మొత్తుకున్నా నిధులు రాలేదు. రైల్వే, రోడ్డు భవనాల శాఖ సంయుక్తంగా చేపట్టిన ఈ బ్రిడ్జి రైల్వే శాఖ పనులు పూర్తయినా ఆర్‌అండ్‌బి పనులు పూర్తి కాలేదు. స్తంభాలు వేసి వదిలేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో రైళ్లు వచ్చే పోయే ప్రతిసారి గేటు వేయాల్సి వస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఈ అంశాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వీనీ వైష్ణవ్ దృష్టికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకువెళ్లారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం మోయలేనందున ఆర్‌వోబి నిర్మాణంకు అయ్యే మొత్తం ఖర్చు రూ.36.91 కోట్లు రైల్వేశాఖ భరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లేఖ రాశారు. ఇందుకు స్పందించిన రైల్వేశాఖ నిధులిచ్చేందుకు అంగీకరించిందని పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం తెలిపారు.

మహిళా వైద్యులు, సిబ్బందికి రేపు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : మహిళా దినోత్సవాన్ని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షుడు పి.బాలసుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా 'నారీ నీకు నీరాజనం' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మొత్తం 9 మంది స్టాఫ్ నర్సులు, ఆరుగురు డాక్టర్లు, మరో ఆరుగురు మహిళా సిబ్బందికి సన్మానిస్తామన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్

- **భూరీసర్వే, సిటిజెన్ మ్యాపింగ్ పనుల పరిశీలన**
- **తప్పులేమీ లేకుండా భూ రికార్డులు రూపొందించాలని ఆదేశం**

ప్రజాశకి - మేడికొండూరు

మండలంలో గురువారం పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సిరిపురంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటిర్మీడియట్ పరీక్షలను పరిశీలించారు. పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాలు, పరీక్షలు రాసిన తర్వాత జవాబు పత్రాలు తదితర కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ సక్రమంగా నిర్వహించాలని, భద్రంగా రవాణా చేయాలని చెప్పారు. అనంతరం మందపాడులో పొలాల రీ సర్వేను పరిశీలించారు. రీ సర్వే పనుల పురోగతిని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం భూములను భూ యజమానుల సమక్షంలో రీ సర్వే చేయాలని తప్పులకు అవకాశం లేకుండా భూ రికార్డులు రూపొందించాలని ఆదేశించారు. భూ రికార్డుల్లో భూ యజమానుల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, భూముల క్లాసిఫికేషన్ యజమానుల పేర్లు అక్షర దోషాలు లేకుండా నమోదు సమయంలోనే అత్యంత జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. వీఆర్వో లాగిన్ స్థాయిలోని అన్ని వివరాలు రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి భూముల్లో నివాసా స్థలాలున్న ప్రాంతం మినహా మిగతా ప్రాంతం ఆక్రమణలు జరగకుండా దేవదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం దేవాదాయ శాఖ స్థలంలో ఉంటున్న నివాసితుల రికార్డులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ 79వ సచివాలయ పరిధి లక్ష్మీనగర్‌లో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న సర్వేలను పరిశీలించారు. ఎంఎస్ఎంఇ, హోంట్ టు వర్క్, సిటిజన్ మ్యాపింగ్ మిస్సింగ్ సర్వేలను పరిశీలించారు. సర్వే యాప్‌లో నివాసితుల వివరాలను సచివాలయ ఉద్యోగులు నమోదు చేస్తున్న విధానమును పరిశీలించారు. సర్వేలకు ప్రజలు సహకరించాలని, సర్వేలో నమోదు చేసిన డేటా ఆధారంగానే సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుకు అవకాశం ఉంటుందని చెప్పారు. శనివారం నాటికి సచివాలయ పరిధిలో సర్వేలన్నీ నూరు శాతం పూర్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా పేరేచర్ల, గుండ్లపాలెం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీనివాసులు, ఇంటర్మీడియట్ ఆర్ఐఒ జుబేర్, ఏడి ల్యాండ్ రికార్డ్స్ సర్వే పవన్ కుమార్, మేడికొండూరు తహశీల్దార్ హరిబాబు, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సర్వే ఇన్‌స్పెక్టర్ కిషోర్‌బాబు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే మల్లికార్జునరావు, మేడికొండూరు మండల సర్వేయర్ కె.సాంబశివరావు, మందపాడు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈఓ కె.విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ సెక్రెటరీ శ్రీనివాసులు, డిఎల్‌డిఒ వై.పిచ్చిరెడ్డి, గ్రామ వార్డు సచివాలయ కో-ఆర్డినేటర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్తెనపల్లిని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుదాం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణాన్ని చెత్త రహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చి దిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పోటీలో భాగంగా పట్టణాన్ని రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలబెట్టేందుకు నిబంధనలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పురవీధుల్లో బహిరంగ మల, మూత్ర విసర్జనలు నిషేధమని తెలిపారు.బహిరంగ మూత్ర విసర్జనకు రూ 50, బహిరంగ మలవిసర్జనకు రూ.200 అపరాధరుసుము వేస్తామని అన్నారు.

తోడికోడలని ఆశ్రయమిస్తే ఇంట్లో నుండే గెంటేశారు..

తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీస్‌స్టేషన్లో అత్తా, కోడలు ఫిర్యాదు

మీడియాతో మాట్లాడుతున్న కామినేని మౌనిక

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

నాకు, నా భర్తకి రక్షణ కల్పించాలంటూ తాడేపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట కామినేని మౌనిక, కామినేని అరుణకుమారి మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామం రాధా రంగానగర్‌కు చెందిన కామినేని మౌనిక, కామినేని అరుణ కుమారి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ తాడేపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. మొన్న దౌర్జన్యంగా మా ఇంట్లో కొంతమంది చొరబడి మమ్ములను కొట్టారని అన్నారు. పోలీసు వారు, కోర్టు మాకు న్యాయం చేయాలని అన్నారు. కామినేని అరుణ కుమారి మాట్లాడుతూ మా తోడికోడలని ఆశ్రయమిస్తే నన్నే ఇంట్లో నుండి గెంటేసారని కామినేని అరుణకుమారి ఆవేదన వ్యక్తం చేసింది. నన్ను చంపాలని చూస్తే నేను తప్పించుకుని పారి పోయానని నా కొడుక్కి, నా కోడలికి రక్షణ కల్పించాలని పోలీ సులను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. రెండు ఇళ్లల్లో ఒకటి నా కొడుక్కి ఇవ్వాలని అన్నారు. నాకు, నా కొడుక్కి, కోడలికి రక్షణ కల్పించాలని పోలీస్ వారిని కోరుతున్నామని అన్నారు.

కనుమూరి రాజ్యలక్ష్మికి 'నారీ రత్న' ఉమెన్ ఆఫ్ ఎక్సెలెన్స్-2025 పురస్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాహిత్యసేవా రంగాలలో వినూత్న ఒరవడిని సృష్టిస్తున్న అంతర్జాతీయ సాంసతిక, సామాజిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త సౌజన్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నరసరావుపేటకు చెందిన కనుమూరి లక్ష్మీ "నారీ రత్న " ఉమెన్ ఆఫ్ ఎక్సెలెన్స్ 2025 అవార్డుకు ఎంపికయ్యారు. వృత్తి రీత్యా లెక్చరర్ గా, ప్రధానోపాధ్యాయురాలిగా ప్రవృత్తి సాహితీవేత్తగా, కవయిత్రిగా, కాలమిస్ట్ గా, టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధిగా వీటితో పాటుగా ఎన్నో సామాజిక సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంలో చేస్తున్న అవిరళ కృషికి గాను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డును 9 న విజయవాడలో అందుకోనున్నారు. ఈ సందర్భంగా కనుమూరి రాజ్యలక్ష్మి సంస్థ నిర్వాహకులకు కతజ్ఞతలు తెలిపారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ కళ్యాణ్‌రాజు

డ్రోన్ కెమెరాలతో పని పడతాం

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఇకనుండి డ్రోన్ కెమెరాలో ఉపయోగించి అసాంఘిక శక్తుల పని పడతామని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు తెలిపారు. గురువారం సాయంత్రం కృష్ణ నదిలోని పుష్కరఘాట్లు, రైల్వే బ్రిడ్జి సమీపంలో గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని జంటలకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. బహిరంగంగా మద్యం సేవించే వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదని చెప్పారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

స్కౌట్ విద్యార్థులకు సేవాభావం ఉండాలి

ప్రజాశక్తి-పెదనందిపాడు

స్కౌట్ విద్యార్థులతో ఎంఇఒలు

స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలని, వృద్ధులకు, అంధులకు, ఆపదలో ఉన్న వారికి తమ సహాయ సహకారాలు అందించడానికి ముందుండాలని ఎంఇఒలు ముద్దన శ్రీనివాసరావు, పోపూరి జాకబ్ అన్నారు. పెదనందిపాడు జెడ్పీ పాఠశాలలో గురువారం భారత స్కౌట్ అండ్ గైడ్ గ్రూప్‌ను గ్రూప్ జిల్లా సెక్రెటరీ ఏడుకొం డలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.లక్ష్మీదుర్గ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఇఒలు మాట్లాడుతూ స్కౌట్ సర్టిఫికెట్స్ ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్ సీట్లలోను, ఇతర ఉద్యోగ అవకాశాల్లోనూ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. విద్యార్థులు ఈ అవకా శాన్ని వినియోగించుకొని తమ జీవిత లక్ష్యాలను సాధించుకోవచ్చని చెప్పారు. ఏడుకొండల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలలో స్కౌట్ అండ్ గైడ్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ గ్రూపులో 32 మంది స్కౌట్ విద్యార్థులతో పాటు, లక్ష్మీబాయి కంపెనీ నందు 32 మంది గైడ్ విద్యార్థులో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ ఉపాధ్యాయులు ఎం.సురేష్ కుమార్, గైడ్ ఉపాధ్యాయిని బండారు దేవిక, ప్రత్తిపాడు స్కౌట్ ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నారు.

పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి- తాడేపల్లి

పరీక్ష పేపర్లను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

తాడేపల్లి పట్టణంలోని నులకపేట ఎంపియుపి ఉర్దూ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి వి.రేణుక, ఎంఈఓలు జి.శాంతకుమారి, డి.నాగేశ్వరరావు గురువారం సందర్శించారు. ఇటీవల విద్యార్థులు రాసిన ఎస్ఎఐ పరీక్ష పేపర్లను పరిశీలించారు. ఇటీవల జరిగిన క్యాలిగ్రాఫి పోటీల్లో బహుమతి సాధించిన విద్యార్థిని కరుణశ్రీనీ అభినందించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.రవిబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్.కె బాబావలి పాల్గొన్నారు.

జనరల్ నోటీసు
ఎడిషినల్ సివిల్ జడ్జి, తెనాలి వారి కోర్టు నందు (సీనియర్ డివిజన్)
ఐ.పి. నెం. 1/2025

మధ్య :
1) మద్దుల మాధవ విద్య తీర్థ గుప్త, S/o లేటు వెంకట సుబ్బారావు గుప్త, డి. నెం. 18-12-22, ద్వారకామయి అపార్టుమెంట్స్ ఎదురు, రామలింగేశ్వరపేట, తెనాలి, గుంటూరు జిల్లా.
2) మద్దుల నాగశిరోమణి, భర్త: మాధవ విద్యా తీర్థ గుప్త, డి.నెం. 18-12-22, ద్వారకామయి అపార్టుమెంట్స్ ఎదురు, రామలింగేశ్వరపేట, తెనాలి, గుంటూరు జిల్లా .
3) మద్దుల పవన్ వెంకట నాగ సాయి కృష్ణ, S/o మాధవ విద్యా తీర్థ గుప్త, డి.నెం. 18-12-22, రామలింగేశ్వరపేట, తెనాలి .....పిటీషనర్లు

మరియు

1) తెల్ల శామ్యూల్, S/o పిటీషనర్లకు తండ్రి పేరు తెలియదు, మాదిగపల్లి, వేమూరు, బాపట్ల జిల్లా.
2) కస్తూరి నాగరాజు, S/o పిటీషనర్లకు తండ్రి పేరు తెలియదు, మాదిగపల్లి, వేమూరు, బాపట్ల జిల్లా
3) పాముల సాయి చరణ్ గోపిచంద్, S/o పిటీషనర్లకు తండ్రిపేరు తెలియదు, అంబేద్కర్ నగర్, వేమూరు, బాపట్ల జిల్లా, ...రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి.లో పిటీషనర్లు తమను ఇన్ సాల్వెంట్లుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుకోమని శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసును ఆర్డర్ వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 10-3-2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥ లకు పైన తెలిపిన కోర్టుకు మీరు స్వయంగాకానీ, మీ తరుపు న్యాయవాది ద్వారాగాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషనును మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 10-3-2025

సంకా కోటేశ్వరరావు
పిటీషనరులు తరపు న్యాయవాది.
సెల్ : 9247252160, 9391493650

NOTICE
IN THE COURT OF THE PRL. SR. CIVIL JUDGE, TENALI
O.S. 55/2011 EP 59/2024

Between :
L.Naga Venkata Satyanarayana & others .... DHRs
Vrs
Vajrala Bhishma Mohan (died) & others .... JDR's

JDR's 9 to 11 :
JDR 9 : సంగోజు స్వర్ణలత, భర్త : లేటు వెంకట సుబ్బారావు, హిందూ, 48 సం॥లు, గృహిణి, R/o డోర్ నె. 8-4-29, ఆర్.వి.గిరి రోడ్డు, బాలాజీరావు పేట, తెనాలి.
JDR 10 : సంగోజు క్రాంతికుమార్, తండ్రి : లేటు వెంకట సుబ్బారావు, R/o డోర్ నె. 8-4-29, ఆర్.వి.గిరి రోడ్డు, బాలాజీరావు పేట, తెనాలి.
JDR 11 : సంగోజు రవికుమార్, తండ్రి : లేటు వెంకట సుబ్బారావు, R/o డోర్ నె. 8-4-29, ఆర్.వి.గిరి రోడ్డు, బాలాజీరావు పేట, తెనాలి.

ఇందుమూలంగా జెడిఆర్స్ 9 నుండి 11 లకు తెలియజేయునది ఏమనగా పై కోర్టులో ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు జారీ చేయు నిమిత్తం ఇ.పి. 59/2024 ను దాఖలు చేయగా, మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తెలిసి కూడా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు జారీ చేయు నిమిత్త ది. 28-3-2025న ఉదయం 10-30 గం.లకు వాయిదా ఇచ్చియున్నారు. ఆ రోజున మీరు కానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచు కోగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేర)
వాయిదా 28-3-2025

ఇట్లు
శ్రీ వెల్లకి విశ్వేశ్వర శాస్త్రి,
డిహెచ్ఆర్స్ తరపు న్యాయవాది, తెనాలి.
సెల్ : 7799300284.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
ఇ.పి.నెం.11/2024 ఇన్ ఓ.యస్.నెం.200/2016

బిట్వీన్:
బెల్లంకొండ నరసింహా రావు .....డి.హెచ్.ఆర్/వాది
మరియు
గొరిజాల శ్రీనివాస రావు .... జె.డి.ఆర్./ప్రతివాది

టు,
గొరిజాల శ్రీనివాస రావు, తండ్రి.యానాది రావు,నివాసం:ఫ్లాట్ నెం.302, విఘ్నేశ్వర అపార్ట్ మెంట్స్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, విద్యానగర్ 1వలైను, గుంటూరు(సిటీ & జిల్లా)

పైనెంబరు అమలు పిటీషనులో జె.డి.ఆర్.అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా నోటీసు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.25-03-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)
వాయిదాతేది:25-03-2025

లంకా విజయ కుమార్,
లంకా వంశీకృష్ణ ,
డి.హెచ్.ఆర్/వాది తరపు న్యాయవాదులు,
రవీంద్ర నగర్,గుంటూరు.
సెల్: 90305 95227

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్.నెం.990/2019

బిట్వీన్:
దొంతి రెడ్డి కోటి రెడ్డి .....వాది
మరియు
షేక్ మహబూబ్ బీ (డైడ్) వగైరాలు .... ప్రతివాదులు

టు,
4వ ప్రతివాది: షేక్ అల్లాహ్ బి,భర్త.యూసూబ్, వార్డు నెం.11, డోర్ నెం.11-83, ముస్లీం పాలెం,వాటర్ ట్యాంక్ దగ్గర, పెదకాకాని (గ్రామం %ಐ%మం), గుంటూరు జిల్లా.

పైనెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా సమన్లు పంపిచినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.01-04-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)
వాయిదాతేది:01-04-2025

కేసానుపల్లి వెంకట శ్రీరామ్ సుబ్బారావు,
వాది తరపు న్యాయవాది,
6/4 అరండల్ పేట, గుంటూరు,
సెల్:98491 87315

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం..2425/2024 ఇన్
ఓ.యస్. నెం. 385/2024

బిట్వీన్ :
Shaik Mohammed Reeyan and another ..... పిటీషనర్స్ / 3rd Parties
ఎదిరి
Potluri Krishna Kishore and anthers (ప్లెయింటిఫ్) .... రెస్పాండెంట్స్

To,
R2 : Shaik Abdul Hafeez (Defendent)
S/o Johny, D.No. 14-197/19, Pedaravuru Village, Tenali Mandal, Guntur District.

పై నెంబరు దావాలో ఐ.ఏ. 2425/2024 పిటీషన్ పరిహారం కోరుతూ మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసునిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 17-3-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారాగానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 17-3-2025

టి.ప్రభాకరరావు,
పిటీషనర్/ 3rd Parties తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 7396961972

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం..2438/2024 ఇన్
ఓ.యస్. నెం. 385/2024

బిట్వీన్ :
Shaik Mohammed Reeyan and another ..... పిటీషనర్స్ / 3rd Parties
ఎదిరి
Potluri Krishna Kishore and anthers (ప్లెయింటిఫ్) .... రెస్పాండెంట్స్

To,
R2 : Shaik Abdul Hafeez (Defendent)
S/o Johny, D.No. 14-197/19, Pedaravuru Village, Tenali Mandal, Guntur District.

పై నెంబరు దావాలో ఐ.ఏ. 2438/2024 పిటీషన్ పరిహారం కోరుతూ మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసునిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 17-3-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారాగానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 17-3-2025

టి.ప్రభాకరరావు,
పిటీషనర్/ 3rd Parties తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 7396961972

LOSS OF PASSPORT

I, THOTA VENKATESH S/o THOTA ANJAIAH, H.No 6-50, Sivalayam Street, Kesanupalli (V) Dachepalli (M) Palnadu Dt,A.P-522414. have lost my Passport vide bearing No. **N6285739,** Dated:26-02-2025, while I was travelling from Kesanupalli to Dachepalli, on my bike. If anybody found please **Contact: 8142719319.**

సమీక్ష నిర్వహిస్తున్న ఇఇ బాలాజీ నాయక్

పక్కా గృహాలు కోసం ఆన్‌లైన్ చేయించుకోండి

డిప్యూటి ఇఇ బాలాజీనాయక్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల అర్బన్, రూరల్ పరిధిలో నివాస గృహాలు లేని వారు నూతన పక్కా గృహాలు కొరకు తమ పేర్లను ఆన్‌లైన్ చేయించుకోవాలని గృహ నిర్మాణశాఖ డిప్యూటి ఇఇ ఆర్. బాలాజీ నాయక్ కోరారు. స్థానిక ఇఇ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో ఇఇ బాలాజీనాయక్ మాట్లాడుతూ పక్కా గృహాలు కావాల్సిన వారు ఈనెల 31వ తేదీ లోపు గ్రామ, వార్డు సచివాలయాల్లో తమ పేర్లు ఆన్‌లైన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవ కాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో గృహనిర్మాణ శాఖ ఎఇ ఎస్. మరియదాసు, డిఇఒ ఫణీంద్ర, వర్క్‌ఇన్స్‌పెక్టర్లు టి. అలి, కె.తేజ, ఎం. మహేంద్ర, డి. ఎలిశమ్మ పాల్గొన్నారు.

చెడు స్పర్శపై అవగాహన కల్పిస్తున్న ప్రశాంత్

చెడుగా స్పర్శిస్తే వెంటనే తల్లిదండ్రులు చెప్పండి

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి.ప్రశాంత్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఎవరైన చెడుగా స్పర్శిస్తే వెంటనే తల్లిదండ్రులుగానీ, ఉపాధ్యాయులకు గానీ, సంరక్షకులకుగానీ తెలియజేయాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి. ప్రశాంత్ అన్నారు. గురువారం మాచర్ల మండలం ఎస్టీ గరల్స్ రెసిడెన్సియల్ పాఠశాలలో మాచర్ల మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యంలో పోస్కో చట్టంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం పోక్సో చట్టాన్ని రూపొందించారని, వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించే వారికి ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుందన్నారు. శారీరకంగా, మానసికంగా వారిని వేధిస్తే నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటారన్నారు. 18 ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. వారిపై అత్యా చారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్షలతో పాటు మరణశిక్ష కూడా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది జి.వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవాని పాల్గొన్నారు.

ఆటల పోటీలతో ఉద్యోగినుల సందడి

జెండా ఊపి పోటీల ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పి

కళ్లకు గంతలు కట్టుకుని పోటీలో పాల్గొన్న మహిళలు

కబడ్డీ పోటీలో మహిళలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్ లో గురువారం జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావులు ప్రారంభించగా, జిల్లా నలుమూల నుంచి వచ్చిన మహిళా ఉద్యోగులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా మహిళా ఉద్యోగుల సేవలను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ పింక్ బెలూన్లను ఎగరేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, డీఎఫ్ఓ కష్ణప్రియ, ఆర్డీవో మధులత, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు....

వాలీబాల్, టెన్నికాయిట్ వంటి ప్రొఫెషనల్ ఆటలతో పాటూ మ్యూజికల్ చైర్స్, స్పూన్ రన్నింగ్ రేస్, కళ్ల గంతల వంటి సరదా ఆటలతో మహిళా ఉద్యోగులు రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఉదయం ఔట్‌డోర్ గేమ్స్‌కు ప్రాధాన్యత నిచ్చినా, ఎండ వేడిమిని దష్టిలో ఉంచుకుని మధ్యాహ్నం నుంచి చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించారు.

విజేతలకు బహుమతులను అందజేస్తాం : కలెక్టర్

వివిధ పోటీలలో గెలిచిన విజేతలకు మార్చి 8న బహుమతులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. దాదాపు 500 మంది వరకూ మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా పోలీసు ఆయుధాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

తాడు లాగు పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఈపూరు, అంగలూరు గ్రామాలలో ఉపాధి కూలీలతో జరుగుతున్న పంట కాలవ పూడికతీత పనులను పల్నాడు జిల్లా డ్వామా పీడీ ఎం సిద్ధలింగమూర్తి గురువారం పరిశీలించారు. పని ప్రదేశాలలో ప్రధమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేస్తే రూ.300లు కూలి పడుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ కార్డులో రిజిస్ట్రేషన్ చేసుకున్న కూలీలకు భీమా వర్తింపజేస్తుందన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో 15 నీటి సేద్యపు కుంటలు తీసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. భూగర్భ జలాలు పెరగడానికి నీటి సేద్యం కుంటలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 10 ఇంకుడు గుంతలు తీయించాలన్నారు. 90 99 రోజులు పని చేసిన కుటుంబాలకు వంద రోజులు పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఎక్కువమంది పనులకు వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె ప్రభాకర రావు, ఏపీఓ పుష్పరాజ్, టిఎ హనుమంతరావు, బి లింగారావు, బీఎఫ్ టి లు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి

ఉద్యోగినులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారిణి టివి కృష్ణ కుమారి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులకు లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, పింకీ పాంకి తదితర ఆటల పోటీలను నిర్వహించారు. మహిళా ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన శనివారం బహుమతులు అందజేస్తామని కృష్ణకుమారి తెలిపారు. ఆమె మాట్లా డుతూ మహిళలను గౌరవించి, పూజించే సంస్కతి మనదన్నారు. అనేక రంగాల్లో మహిళలు తిరుగులేని నాయకత్వాన్ని పోషిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. సమాజంలో ప్రతి మహిళా అన్ని రంగాలలో సమానత్వం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న ఎంపిడిఓ కృష్ణకుమారి

పోలీసుల తీరుపై ఎస్‌పికి మహేష్‌రెడ్డి ఫిర్యాదు

మీడియాతో మాట్లాడుతున్న కాసు మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి నాయకులు, కార్యకర్తలపై పోలీసు జులుం చూపిస్తే చూస్తూ ఊరుకునేది లేదనీ, న్యాయ పోరాటం చేస్తామని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్ రెడ్డి అన్నారు. వైసిపి కార్యకర్తలపై ఉద్దేశ్య పూర్వకంగా అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడుతున్నారని పోలీసుల వైఖరి ప్రజాస్వామ్య బద్ధంగా లేదని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి కె.శ్రీనివాసరావును కలిసి దాచేపల్లి పోలీసులపై ఫిర్యాదు చేశారు. దాచేపల్లి పోలీస్‌స్టేషన్ సిఐ భాస్కర రావు, ఎస్ఐ సౌందర్ రాజన్, పాపారావు అన్యాయంగా వైసిపి కార్యకర్తలను స్టేషన్ పిలిపించి తీవ్రంగా కొట్టారనీ, వైసిపి నాయకులు ధర్నా చేయబోతున్నారని తెలుసుకుని వాళ్ళని విడిచిపెట్టారని తెలిపారు. వేధింపులపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వారిపై మరిన్ని కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వైసిపి నాయకులు చెబుతున్నారన్నారు. వైసిపి నాయ కులు హనుమంతరావు, చిరంజీవిని దాచేపల్లి పోలీసులు స్టేషన్‌కు పిలిపించి కొట్టడంతో గాయాల పాలయ్యారన్నారు. దీనిపై తమ అధినేత మాజీ ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి ఆదేశాల మేరకు హైకోర్టులో కేసు ఫైల్ చేశామన్నారు.

పోసాని పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ముగిసిన విచారణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సినీ నటుడు, దర్శకుడు, రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోసాని కృష్ణ మురళిని పోలీస్ కస్టడీకి అడుగుతూ నరసరావుపేట 2వ పట్టణ పోలీసులు దాఖలు చేసిన పోలీసు కస్టడీ పిటిషన్‌పై గురువారం విచారణ ముగిసింది. పోసాని తరపు న్యాయవాదులు తమ వాదన వినిపిస్తూ ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని సరైన ఆధారాలు లభించ లేదని నిర్దిష్టమైన ఆరోపణలు లేవన్నారు. సాక్షాల సేకరణ పూర్తయిందని అయినప్పటికీ బెయిల్ పిటిషన్ ఆలస్యం చేయడం కోసమే పోలీసులు పోలీస్ కస్టడీ పిటిషన్ దాఖలు చేశారన్నారు. పోలీసుల చర్యలతో పోసాని మానసిక, శారీరక వేదన అనుభవిస్తున్నారని అన్నారు. ఫిర్యాదు ప్రకారం పోలీసులు ఆరోపి స్తున్నట్లు వివిధ వర్గాల మధ్య శత్రుత్వం పెంచే విధంగా పోసాని సందేశం లేదని ఈ నేపథ్యంలో పోలీస్ కస్టడీ పిటిషన్ డిస్మిస్ చేయాలని వాదించారు. పోలీసు తరపున సీనియర్ ఏపిపి లాల్ సింగ్ లక్ష్మీరాం నాయక్ తన వాదనలు వినిపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిందితుడిపై 17 కేసులలో దర్యాప్తు పెండింగ్‌లో ఉందన్నారు. రిమాండ్‌కి ప్రొడ్యూస్ చేసినప్పుడు ఏ విధమైన అనారోగ్య సమస్యలు ఉన్నట్లు నిందితుడు తెలుపలేదన్నారు. ఈ స్థితిలో నిందితుడిని పోలీసు కస్టడికి ఇవ్వకుంటే దర్యాప్తు ఆలస్యం అవుతుందన్నారు. దర్యాప్తు త్వరిత గతిన పూర్తవడానికి నిందితుడిని వారం రోజులపాటు పోలీసులకు అప్పగించాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయాధికారి తీర్పును శుక్రవారానికి వాయిదా వేశారు. కాగా గురువారం జరగాల్సిన పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు అతని న్యాయ వాదుల కోరిక మేరకు శుక్రవారం జరగనున్నాయి.

నూతన దేవస్థానానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని గారపాడు గ్రామంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థాన శంకుస్థాపన గురువారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్, స్థానిక నాయకులు మక్కెన సాగర్, రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు 5
శుక్రవారం 7 మార్చి 2025

11 నుండి ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులు ప్రారంభిస్తున్న దష్ట్యా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రజాసౌకర్యార్థం హిందూ కాలేజి జంక్షన్ నుండి నగరంపాలెం, పట్టాభిపురం మెయిన్‌రోడ్, స్తంభాలగరువు ద్వారా గుజ్జనగుండ్ల వరకు రోడ్, డ్రైన్ ఆక్రమణలను ఈ నెల 11వ తేదీ నుండి తొలగింపు చేపడతామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆక్రమణదారులు 10వ తేదీలోపు స్వచ్ఛందంగా తొలగించుకొని జిఎంసికి సహకరించాలని కోరారు.

పసుపు రైతుల పరిహారంపై వినతి

ప్రజాశక్తి-తెనాలి: గతేడాది జనవరి నెలలో దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై సబ్ కలెక్టర్ సంజనా సింహాను గురువారం రైతు సంఘం బృందం కలిసింది. పరిహారంపై ప్రభుత్వ హామీని త్వరితగతిన నెరవేర్చాలని వారు కోరారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 380 మంది పసుపు రైతులకు పరిహారం అందాల్సి ఉందని, ప్రభుత్వం ఆమోదించిన పరిహారం మొత్తాన్ని ఒకే విడతలో చెల్లించాలని కోరామని, సబ్ కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో

సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న రైతు సంఘం బృందం

ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి, గద్దె శ్రీహరి, పోతురాజు కోటేశ్వరరావు, పేర్ని రవి, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, గుళ్ళపల్లి సుబ్బారావు, యర్రు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మా సమస్యలను పరిష్కరించరూ...

93వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి: న్యాయమైన తమ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం అందుకు చొరవ జూపాలని ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు కోరారు. తమకు రావలసిన బకాయిల కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 93 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో బి దానయ్య, ఎస్కే కాసిం, షేక్ ఇస్మాయిల్ తదితరులు కూర్చున్నారు. దీక్షలను సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కష్టార్జితం వాళ్లకు దక్కే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యం ఒప్పించి కార్మికులతో చర్చలు జరిపి మంచి వాతావరణంలో పరిష్కార దిశగా చొరవ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, కె ఆదినారాయణ, ఎం

దీక్షలో పాల్గొన్న సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు

గురువయ్య, యెహెూషువ, వై సాంబయ్య, ఎస్.కె ఆశిష్, జి కొండ, బి అంకయ్య, వై రమాదేవి, విజయ శ్రీ, టి దుర్గ భవాని, వి చార మ్మ, రిబ్కా, డి బేబమ్మ, ఎస్.కె ఇమాంబి, ఎస్ డి రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

23న నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవటానికి ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర హాడ్ హాక్ కమిటీ కోఆర్డినేటర్ కే గోవిందరావు తెలిపారు. మంగళగిరి ప్రెస్‌క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ మార్చి 23వ తేదీన పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మాజీ సైనిక సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు గోవిందరావు ధన్యవాదాలు తెలియజేశారు. మా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. 120 సంఘాల మద్దతుతో ఒక రాష్ట్రం ఒకటే అసోసియేషన్ అనే నినాదంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మంగళగిరి వెట్రన్స్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సాంబశివరావు, జనరల్ సెక్రటరీ పి బాలస్వామి, ట్రెజరర్ కే సాంబశివరావు, షేక్ అమన్ పాల్గొన్నారు.

విద్యా బోధనలో సమూల మార్పులు

ఎఎన్‌యు ఇన్‌ఛార్జి విసి గంగాధరరావు

ప్రజాశకి-ఎఎన్‌యు: నేటి ఆధునిక సాంకేతిక యుగంలో బోధనా పద్ధతులు రూపాంతరం చెందాయని ఎఎన్‌యు ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.గంగాధరరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగం ఆధ్వర్యంలో ఎడ్యుకేషనల్ పర్స్పెక్టివ్స్ అండ్ రోల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేటర్స్ ఇన్ ఇండియా అనే అంశంపై రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. హైదరాబాదులోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యా విభాగం ఆచార్య యం.వనజ మాట్లాడుతూ ప్రపంచం వేగవంతంగా అభివద్ధి చెందుతుందన్నారు. ఈ అభివద్ధిని పసిగట్టాలంటే తప్పనిసరిగా విద్యావంతులు, కనీస విద్య అవగాహన ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు నైపుణ్యాలను పెంచుకుంటున్నారని వివరించారు. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నేటి తరం ఉపాధ్యాయులు, అధ్యాపకులు వారు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే.రత్నషీలా మణి, సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ పి.బ్రహ్మాజీరావు, ప్రముఖ విద్యావేత్త గద్దె మంగయ్య, డాక్టర్ ఎం. వసంతరావు డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ సందీప్, దేశంలోని పలు కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుంచి సీనియర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'కాంచనమాల' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి: భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 7న సాయంత్రం నాలుగు గంటలకు గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయంలో 'తెలుగు సినిమా డ్రీమ్ గర్ల్ కాంచనమాల' పుస్తకావిష్కరణ జరుగుతుందని ఇస్కస్ ప్రతినిధి బొల్లిముంత కష్ణ గురువారం తెలిపారు. తెలుగు సినిమా చరిత్రలో చెరగని ముద్ర వేసిన కాంచనమాల జీవిత చరిత్రను అరుదైన విషయాలు, చిత్రాల సమాహారంతో సంపాదకులు పారా అశోక్ కుమార్ రూపొందించిన పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ పి దక్షిణామూర్తి ఆవిష్కరిస్తారని తెలిపారు. కళాకారులు కళాభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుండి 'సరితం 2కె-25' ఫెస్ట్

ప్రజాశక్తి-మేడికొండూరు: మండలంలోని విషదళ అడ్డరోడ్డు వద్ద గల ఎన్నారై ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్ర, శనివారాలలో సరితం 2కె-25 ఫెస్ట్ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసు తెలిపారు. ఈ సరితం 2 కె 25 టెక్నికల్ ఫెస్ట్‌కు ముఖ్య అతిథులుగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సినీ ప్రముఖులు మంచు మనోజ్, ప్రముఖ పారిశ్రామికవేత్త కె.శరత్ పాల్గొంటారని తెలిపారు. సాంకేతిక ఆధునిక పరిజ్ఞానంలో రోజురోజుకీ పెరుగుతున్న నూతన విధానాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన చేయడం జరుగుతుందని తెలిపారు.

29 నుంచి జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

భూమి పూజలో పాల్గొన్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్: ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెనాలిలో జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన నిర్వహించనున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు తాడిబోయిన హరి ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలు మార్చి 29 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయన్నారు. పలు రాష్ట్రాలు నుంచి వచ్చిన ఎడ్లు వాటి బల ప్రదర్శనతో పాటు పశుపాల ప్రదర్శన ఏర్పాటు చెడుతున్నట్లు హరిప్రసాద్ అన్నారు. కష్ణ-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ప్రదర్శనకు సంబంధించి తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రాంగణంలో గురువారం భూమి పూజ నిర్వహించామన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పోటీలను నిర్వహించడం ఆనవాయితీ అయినప్పటికీ మధ్యలో వైసిపి అధికారంలోకి రావడంతో కొంత ఆటంకం ఏర్పడటం, తిరిగి ఈ పోటీలను కొనసాగించడం పట్ల పలువురు టిడిపి నేతలు హర్షం వ్యక్తంచేశారు. రైతులు, తెనాలి పరిసర ప్రాంత ప్రజలు వేలాదిగా పాల్గని ఈ పోటీలను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మంగమూరి హరి ప్రసాద్, మాజి ఎంపిపి వెంకట్రావు, ఈదర వెంకట పూర్ణచంద్, రావి చిన్ని, సుంకర హరి కష్ణ, కుదరవల్లి శ్రీనివాసరావు, కొండా రమాదేవి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-మంగళగిరి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఎంటిఎంసి పరిధిలోని డ్వాక్రా, అంగన్వాడి మహిళ ఉద్యోగులకు మంగళగిరి పట్టణంలోని అంజుమన్ ఈద్గా కమ్యూనిటీ హాల్‌లో ఆటల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలను కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శకుంతల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 రకాల ఆటల పోటీలను మహిళలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి ఈ నెల 8వ తేదీన జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, సికె గర్ల్స్ హైస్కూల్ పీటీ బాలత్రిపుర సుందరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు: మండలంలోని అన్నపర్రు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్ తదితర విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సెక్రెటరీ ఏ అపర్ణ, మహిళా పోలీసు శివ నాగలక్ష్మి, వివో ఎస్ సుభాషిణి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.కె ముబీనా, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, హేమలత పాల్గొన్నారు.

అన్నపర్రులో ఆటల పోటీలు

బాల్య వివాహాలతో నష్టాలపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలిరూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కొలకలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు తెనాలి సిడిపివో డాక్టర్ ఎం సునీత పర్యవేక్షణలో బాల్య వివాహాలపై బాలికలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు కారణంగా కలిగే నష్టాలను వివరిస్తూ కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో ప్లాస్టిక్ సంచులు వినియోగంతో పాటు, వాటిని పొదుపుగా వాడాలని కొలకలూరు సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ హిమబిందు బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, కొలకలూరు మహిళ పోలీస్ మల్లిక, క్రాఫ్ ఎన్జిఓ రజనీ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వాలి

ప్రజాశక్తి-తుళ్లూరు: మూడు నెలలుగా రాజధాని అమరావతిలోని పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వలేదని, వారి ఆకలి కేకలను పాలకులు కాస్త వినాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు ఎం.రవి గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలింకా ఇవ్వలేదని, పేదలైన ఈ కార్మికులకు నిలిపివేసిన రాజధాని సామాజిక పింఛన్లను పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్రమంతా పారిశుధ్య కార్మికులకు రూ.21 వేలిస్తున్నా రాజధానిలో మాత్రం రూ.12 వేలతో సరిపెట్టడం న్యాయమా? అని ప్రశ్నించారు. ఒక ప్రక్క అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుపుతూ, అసెంబ్లీ చుట్టూ ఊడ్చి శుభ్రం చేసే కార్మికులకు మాత్రం జీతాలు చెల్లించేందుకు చేతులు రావడం లేదని, జీతాలడిగితే పని నుండి తొలగిస్తామంటూ బెదిరిస్తున్నారని, పనిష్మెంట్ల పేరుతో దూర ప్రాంతాల్లో విధులకు పంపుతున్నారని విమర్శించారు. జీతాలు సక్రమంగా చెల్లించని ఏజెన్సీ పైన చర్యలు ఎందుకు తీసుకోరని, జీతాలను ఏజెన్సీ చెల్లించకపోతే ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా ఉన్న సిఆర్‌డిఎ అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నించారు. అర్ధాకలితో పని చేస్తున్న కార్మికులు, వారి కుటుంబాలపైకి అధికార పార్టీ నాయకులను రెచ్చగొట్టి ఉసిగొల్పడం దారుణమని పేర్కొన్నారు. జీతాలను సత్వరం చెల్లించకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

సాగరమాత దేవాలయం

నేటి నుంచి సాగరమాత మహోత్సవాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని కృష్ణా నది తీరానున్న ప్రముఖ పుణ్య క్షేత్రమైన సాగరమాత దేవాలయ మహోత్సవాలను శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది ఈ ఆలయానికి వస్తుంటారు. నాగార్జున సాగర్ జలాశయం ఒడ్డున ఉన్న మేరీమాత, సాగరమాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందువులు, ముస్లిములు అన్ని మతాల వారు ఇక్కడ పూజలు చేస్తుంటారు. భారతీయ సంప్రదాయ రీతులలో నిర్మించిన తొలి క్రైస్తవ మందిరంగా సాగరమాత ఆలయం పేరుగాంచింది. ధూప, దీప, నైవేధ్యాలు, తలనీలాలు, మొక్కులు చెల్లించుకొనే కార్యక్రమాలన్నీ పూర్తిగా హిందూ పద్ధతిలో జరిగే క్రైస్తవ ఆలయం ఇది. ఈ మందిరానికి 1977 అక్టోబర్ 10వ తేదీన అప్పటి గుంటూరు మండల పీఠాధిపతి కాగితపు మరియదాసు ప్రారంభోత్సవం చేశారు. నిర్మాణానికి మరియదాసుతో పాటు ముమ్మడి ఇగ్నేషియన్, తానుగుండ్ల బాలశౌరి కృషి చేశారు. ఉత్సవాల నేపథ్యంలో విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేది నుంచి 9వ తేది వరకు నిత్య ఆరాధనలు ఉదయం 9

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలో గల ఎం.ఏ.ఎం ఫార్మసీ కళాశాలలో గురువారం జాతీయ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఫార్మసీ విద్యను స్థాపించడంలో ప్రొఫెసర్ మహా దేవ లాల్ ష్రాఫ్ చేసిన కృషిని గుర్తించి ఆయన పుట్టినరోజున (మార్చి6) జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవంగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించిందన్నారు. 40 మందికి పైగా విద్యార్థులు రక్తదానం చేశారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య మాట్లాడుతూ రక్త దాన శిబిరం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ బ్లడ్ సెంటర్ ఏరియా వైద్యశాల నరసరావుపేట - నేషనల్ సర్వీస్ స్కీం సంయుక్తంగా నిర్వహించాయన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు, నేషనల్ ఫార్మసీ ఎడ్యుకేషన్ డే సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఆర్.యమ్.ఓ డాక్టర్ కె.ఏడుకొండలు, మెడికల్ ఆఫీసర్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కె.రామేశ్వరి ఎండి పాథాలజీలు రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ బి. నాగరాజా, జి శ్రీనివాస్, ఎస్ వర్మ, పి. వెంకటేశ్వర్లు, ఐక్యు ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ బి.రవి తేజ,ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంఆఫీసర్కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యసేవ పథకంపై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య పథకం లక్ష్యం మేరకు అవినీతికి ఎటువంటి ఆస్కారం లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ లో డిస్ట్రిక్ట్ డిసిప్లినరి కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎన్టీఆర్ వైద్య సేవా పథకంపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. పథకం నిర్వహణలో వచ్చిన 77 ఫిర్యాదులను కమిటి సభ్యులు విచారణ చేసి అందులో డబ్బులు వసూలు చేసిన 5 హాస్పిటల్స్ కి జరిమానా విధించటం జరిగిందన్నారు. పేషెంట్లకు బిల్లుల భారం లేకుండా నగదు రహిత వైద్యం అందిచేలా ఆసుపత్రి యాజమాన్యం బాధ్యతాయుతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ బి.వి రంగారావు, పథకం జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జి.చంద్రశేఖర్, డాక్టర్ విక్టర్ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో కలెక్టర్ అరుణ్ బాబు

అభివృద్ధికి దిక్సూచి ఉపముఖ్యమంత్రి

మాట్లాడుతున్న టి.రాజారమేష్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని జనసేనపార్టీ నరస రావుపేట పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య అన్నారు. గురువారం పట్ట ణంలోని గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సమావేశంలో రోశయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 14వ తేదీ పీఠాపురంలో జరిగే సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆయన అన్నారు. అనంతరం చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ మాట్లాడుతూ పేట నియోజక వర్గం నుండి వేలా దిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లి పిఠాపురంలో జరిగే సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ యువనాయకులు మండలనేని చరణ్‌తేజ దుశ్శాలువతో రోశయ్యను సత్క రించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాక నాటి రమాదేవి, శంకర శ్రీనివాస్, బాలాజీ, షేక్‌సుభాని, మునీ ర్ హసన్, భాషా, శరత్, రామారావు, బ్రహ్మ స్వాములు, రవితేజ, శివశంకర్, లీలాకిషోర్, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజుల కోసం ఒత్తిళ్లు.. అడ్మిషన్ల కోసం టార్గెట్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఫీజులు పూర్తిస్థాయిలో వసూలు చేయాలని ఒక వైపు... రానున్న విద్యా సంవత్సరానికి కొత్త విద్యార్థులను చేర్పించాలనే టార్గెట్లు మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు, సిబ్బందిని సతమతం చేస్తున్నాయి. చివరి పరీక్షలను సాకుగా చూపి.. వాటికి హాజరవ్వాలంటే ఫీజులు మొత్తం చెల్లించాలని యాజ మాన్యాలు పరోక్ష బెదిరింపులకు దిగుతున్నాయి. ఈ క్రమంలో పరీక్షలకు సిద్ధమవ్వాల్సిన విద్యార్థులు కంగారు పడుతుండగా వడ్డీలకు అప్పులు తెచ్చయినా ఫీజు భారం దించుకుందామని తల్లిదండ్రులు దారులు వెదుక్కుం టున్నారు. ఇదంతా చాలనట్టు కొన్ని విద్యాసంస్థలైతే వచ్చే ఏడాది పదో తరగతి చదివాల్సిన వారి నుండి ముందు గానే ఫీజులు దండుకుంటున్నాయి. ఇందుకు అనుగుణం గానే సిలబస్ బోధననూ ప్రారంభించాయి.వీటన్నింటి నేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థులను ప్రత్యక్షంగా ఫీజులు అడగడం, తల్లిదండ్రులకు ఫోన్‌లు చేయడం, మెసేజ్‌లు పంపడం వంటి వాటితో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదంతా ఒకెత్తయితే తమ కాలేజీలో ముందుగా రూ.5 వేలు, లేదా రూ.10 వేలు ఫీజు చెల్లించి ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం సీటును పొందితే విద్యాసంవత్సరం మొదలయ్యాక మొత్తం ఫీజులో కొంత రాయితీ ఇస్తామని పదో తరగతి విద్యార్థులున్న తల్లిదండ్రులకు కార్పొరేట్ కాలేజీలు వలవేస్తున్నాయి. ఈ ఆఫర్లను తీసుకుని ఆయా విద్యా సంస్థల అధ్యాపకులు, సిబ్బంది పలు ప్రాంతాల్లోని విద్యా ర్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు ఆశలు కల్పిస్తున్నారు. వీటన్నింటి మధ్యలో విద్యార్థుల చదువు అనేది పక్కకెళ్లి ఆర్థిక అంశాలే ప్రధానంగా చుట్టు ముడుతున్నాయి. చిలకలూరి పట్టణంలో పదవ తరగతి వరకు బోధించే ప్రయివేటు స్కూళ్ళు 15 ఉండగా ప్రభుత్వ పాఠశాలలు సుమారుగా నాలుగు ఉన్నాయి. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలలో వెయ్యి, పదిహేను వందల మంది విద్యా ర్థులు ఉన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో సుమారుగా రెండు వేలుగా ఉన్నారు. వీరికి ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు.

పాడి రైతుల సంక్షేమం కోసం సంగం డెయిరీ కృషి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పాడి రైతుల సంక్షేమం కోసం సంగం డెయిరీ ఎంతో కషి చేస్తుందని సంగం డెయిరీ డైరెక్టర్ పులుకూరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాచర్ల మండలం గన్నవరం గ్రామంలోని సంగం డెయిరీ పాల కేంద్రంలో పాడి రైతులకు పశుగ్రాసం క్రింద ఒకొక్క రైతుకు రూ.7500లు చొప్పున ఆరుగురికి మొత్తం రూ 45వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగం డెయిరీ చైర్మన్, పొన్నూరు శాసనసభ్యులు ధూళ్లిపాళ్ల నరేంద్రకుమార్ పాడి రైతుల అభివద్ధి కొరకు వలు సంక్షేమ పథకాలను చేపట్టి అమలు పరుస్తున్నారన్నారు. పాడి రైతులకు ప్రతి ఏడాది పశు గ్రాసం, విత్తనాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివ రించారు. పాల ఉత్పత్తిదారులకు బోనస్, ప్రోత్సాహ కాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సంగం డెయిరీ సొసైటీ అధ్యక్షులు గొలమారి మట్టారెడ్డి, మేనేజర్ ఎన్.శివరామకష్ణ, పశువైద్యాధికారి డాక్టర్ సూర్యారావు, రూట్ సూపర్వైజర్ శివ, గన్నవరం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యదర్శి కందుల రామకష్ణారెడ్డి, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

చెక్కులు అందుకున్న రైతులు

పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలంలోని లాల్‌పురం, మల్లవరం, తురకపాలెం గ్రామ పంచాయితీల్లో గురువారం నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి.సాయికుమార్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు, కార్మికులకు తడి, పొడి చెత్త వేరు చేయటంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలను సందర్శించి పాలసముద్రం మొక్కలు నాటారు. అక్కడి షెడ్లలో తయారైన వర్మీ కంపోస్ట్‌ను విక్రయించటం, షెడ్డు నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న సిఐ ప్రభాకరరావు, ఎస్ సంధ్యారాణి

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి - మాచర్ల

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సిఐ ప్రభాకరరావు హెచ్చరించారు. గురువారం సిఐ ప్రభాకరావు ఎస్ఐ సంధ్యారాణితో కలసి పట్టణంలోని కోర్టు వద్ద వాహనాలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు నమోదు చేశారు. వాహన డ్రైవర్లకు కౌన్సిలంగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవటం వలనే అధిక మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడపరాదన్నారు. మినీ ట్రాలీ వాహనాలు, లారీల్లో జనాన్ని ఎక్కించుకోరాదన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదని తెలిపారు.

పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులు అందరూ పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని పల్నాడు జిల్లా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు అన్నారు. గురువారం అఖిల భారత వి ద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో చిల కలూరిపేట మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల లో, కొత్తరాజాపేటలో ఉన్న గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 86 మంది విద్యార్థులకు పాడ్స్, పెన్నులు, పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పోతవరం కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ షేక్ ఆశ్రుపిన్, పోతవరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ఏఐఎస్ఎఫ్ చిలకలూరిపేట నియో జకవర్గ నాయకులు కంచర్ల లిఖిత్, దాసరి హేమంత్ కుమార్, మేకపోతుల మధు,షేక్ యాసిన్, డి. మనీ, డి ఈశ్వర్, ఏ మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెఎల్‌యును సందర్శించిన అమెరికా బృందం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్: అమెరికాకు చెందిన వేయిన్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ల బృందం గురువారం కెఎల్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. మెకానికల్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ నబిల్ చలోట్, సివిల్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ లీలా మోహన్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సంభందాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ బృందం కెఎల్ విశ్వవిద్యాలయంలోని పరిశోధనా రంగంతో పాటు అద్యాపకులు, విద్యార్థుల మేధోపరిజ్ఞానాన్ని మరింత విస్తతం చేసుకున్నట్లయిందని తెలిపారు. పరిశోధనల లో అనేక అంశాలలో వారికున్న ప్రావీణ్య పాటవాలు ఏమిటన్నది తెలుసుకోవడానికి ఈ చర్చలు సహకరించాయని అన్నారు. వివిధ పరిశోధనాంశాలలో కలిసి చేయగల పరిశోధనలకు పరస్పర సహకారానికై ఒప్పందానికి వచ్చినట్లు వారు తెలియజేశారు.

అమెరికా బృందాన్ని సత్కరిస్తున్న కిషోర్ బాబు

ఈ ఒప్పంద ద్వారా 2వ, 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అమెరికాలోని వేయిన్ స్టేట్ యూనివర్సిటీలో మిగిలిన విద్యను కొనసాగించవచ్చునని అన్నారు. అలాగే అక్కడి విద్యార్థులు కూడా భారత్‌కు వచ్చి ఇక్కడ విద్యను కొనసాగించవచ్చునని అన్నారు. రాబోయే సెమిస్టర్ నుంచి అమల్లోకి వచ్చేలా ఒప్పందపు నమూనా ప్రతిపై రెండు పక్షాలూ అంగీకరించాయని డాక్టర్ కిషోర్ బాబు తెలియజేశారు. చర్చల అనంతరం అమెరికాలో విద్యనభ్యసించే విద్యార్థులనుద్దేశించి అతిథుల బృందం ప్రసంగించింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికాలో చదువుకోవాడానికి కావల్సిన ప్రణాళిక ఎలా ఉండాలో వారు మార్గ నిర్దేశనం చేశారు. ఈ చర్చలలో కెఎల్ యు ఆర్ అండ్ డి అదనపు డీన్ డాక్టర్ బిటిపి. మాధవ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ విజయ్ కుమార్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పోలురాజు, అంతర్జాతీయ సంబంధాల డైరెక్టర్ విజయ మారుతి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ పాల్గొన్నారు.

'లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలి'

ప్రజాశక్తి-చేబ్రోలు : జిల్లా పరిషత్ పాఠశాల నారాకోడూరులో ప్రధానోపాధ్యాయుల ఎం. ఏడుకొండలు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశము నిర్వహించడం జరిగింది . ఈ సమావేశం లో ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కొరకు కషి చేయాలని అన్నారు . తద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు .పాఠశాల నుండి 174 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులచే విద్యా సంవత్సరం ప్రారంభం జూలై నుండి ఉదయం సాయంత్రం అదనపు తరగతి క్లాసులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులందరికి ఉచితంగా విద్యా జ్యోతి పుస్తకాన్ని అందించడం జరిగిందని, ఈ పుస్తకాన్ని ఉపయోగించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు ఈ మాధవి లత , వై రాజారెడ్డి , సిహెచ్ నాగేశ్వరరావు , వెంకటేశ్వరరావు, కె ప్రసాద్, ఎ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

9న మహిళా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి: అనాదిగా సమాజంలో మహిళలు విభిన్న బాంధవ్యాలతో ప్రేమ, ఆత్మీయతానురాగాలను పంచుతూ, సామాజిక అభివద్ధికి ఎంతగానో దోహదపడుతున్నారని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళగిరి ఆర్.ఆర్. కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 9వ తేదీన రాష్ట్రస్థాయి మహిళా సదస్సును నిర్వహిస్తున్నట్లు గా పేర్కొన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సంకారపు జయశ్రీ నియామకంతో పాటు,రాష్ట్ర మహిళా సంఘ కార్యవర్గ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిణి ఎస్.సవిత, ఎం ఎల్ సి పంచుమర్తి అనురాధ, ఆరవ బెటాలియన్ ఐ జి రాజకుమారి, గుంటూరు పశ్చిమ ఎంఎల్ఏ గల్లా మాధవి పాల్గొంటారని తెలిపారు.

విద్యా వ్యవస్థలో మార్పులు : డిపిఒ

ప్రజాశక్తి-దుగ్గిరాల: విద్యా వ్యవస్థలో ప్రభుత్వం మార్పులు తీసుకొస్తుందని డిపిఓ ఎన్ సాయికుమార్ అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పేరెంట్స్ మరియు స్కూల్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన మార్పుల వలన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఫౌండేషన్ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లోని విద్యార్థులను వేరే పాఠశాలలకు పంపించేందుకు తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నట్లు తెలిపారు. అయితే తల్లిదండ్రులు పాఠశాల తరలింపులకు వ్యతిరేకిస్తున్నారు. దుగ్గిరాల మండలంలో నాలుగు పాఠశాలల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. తుమ్మపూడి ఉర్దూ పాఠశాలలో ముగ్గురు వీర్లపాలెం పాఠశాలలో పదిమంది వి వి ఎం పాఠశాల దుగ్గిరాల మరియు నార్త్ పాఠశాల దుగ్గిరాలలో విద్యార్థులు

తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల విద్యాధికారి కె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీవో వల్ల పాఠశాలలకు వచ్చే పిల్లల సంఖ్య తగ్గి డ్రాప్ అవుట్ సంఖ్య పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఏ ఈ గోవర్ధన్ రావు హౌసింగ్ ఇఈ సుబ్బారావు వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మధురకవి నూతక్కి జయంతి సభ

ప్రజాశక్తి-తెనాలి: మధురకవి, కావ్య కళానిధి నూతక్కి అబ్రహాం 102వ జయంతి సభను శుక్రవారం రూరల్ గ్రామం కొలకలూరు బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆది జాంభవ దళిత ఉద్యోగుల సేవాసమితి(డెస్క్) కార్యదర్శి ఉన్నం యెహెస్కేల్ చెప్పారు. రూరల్ గ్రామం కొలకలూరు లో శుక్రవారం

కార్యక్రమ పోస్టర్ను డెస్క్ బందం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా యెహెస్కేల్ మాట్లాడుతూ సాయంత్రం ఐదున్నర గంటలకు డాక్టర్ పి జోసెఫ్ రత్నాకర్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ముఖ్య వక్తగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ భూసరపల్లి వెంకటేశ్వర్లు, గౌరవ అతిథులుగా ప్రముఖ రంగస్థల నటులు పులి పుష్పరాజ్, అక్షర జ్యోతి కాన్వెంట్ కరస్పాండెంట్ బి వి ఆర్ శర్మ, ప్రముఖ కవి డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి పాల్గొంటారని తెలిపారు. సాహితీ ప్రియులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కరపత్రం ఆవిష్కరణలో డెస్క్ బందం యడ్లపల్లి రవి కిరణ్, సుద్ధపల్లి మురళీధర్, మోదుకూరి గురుదేవ్, కొలకలూరి పాపారావు, ఉన్నాం జాన్‌బాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రజక కమ్యూనిటీ హాల్‌ను పూర్తి చేస్తాం

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి కొత్తూరులో అసంపూర్తిగా మిగిలి ఉన్న చాకలి ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని ఎంటిఎంసీ కమిషనర్ ఎస్ కే ఆలీమ్ బాషా రజక వృత్తిదారుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. గురువారం కమిషనర్‌తో పాటు మంత్రి నారా లోకేష్ సెక్రెటరీ అరుణ్‌బాబు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం భాస్కరయ్య, రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, నాయకులు టి.సాంబశివరావు, కె వీరాంజనేయులు, యు దుర్గారావు, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

'పవన్‌కల్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు సరికాదు'

ప్రజాశక్తి-చేబ్రోలు: జనసేన అధినేత, డిప్యూటీ సిఎం అయిన పవన్‌కల్యాణ్‌పై జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు అన్నారు. జగన్ కోడికత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ అని ఎద్దేవ చేశారు. ఈ మేరకు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మట్లాడుతూ ఐదేళ్లపాటు సిఎంగా ఉండి రాష్ట్ర సంపదను జగన్ దోచుకున్నారని, హత్యారాజకీయాలు చేశారని, పవన్ కల్యాన్ కౌలురైతులు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబాలకు రూ.లక్ష సాయాన్ని సొంత డబ్బులతో ఇచ్చారని చెప్పారు. పవన్ కల్యాణ్

గురించి తక్కువగా మాట్లాడే ముందు ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేని దుస్థితిలో వైసిపి ఉన్న పరిస్థితిని గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. తల్లీచెల్లిని వేరుచేసి బజారుకీడ్చిన చరిత్ర జగన్‌ది అయితే జనసేన పార్టీ కార్యకర్తలైనా తప్పు చేస్తే పిలిచి నచ్చజెప్పే వ్యక్తిత్వం పవన్‌కల్యాణ్‌దని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలిస్తోందని, ఇది ఓర్వలేని జగన్ విమర్శలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబునుగాని, పవన్‌కల్యాణ్‌ను గాని తక్కువగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం గ్రామం ఎంహెచ్ నగర్‌లో కమ్యూనిటీ సైట్ గ్రౌండ్ వాల్ నిర్మాణానికి మేరక తోలించేందుకు పనులను గురువారం టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆ ప్రాంత ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు కమ్యూనిటీ సైట్ గ్రౌండ్ వాల్ నిర్మాణానికి, మెరక తోలించేందుకు రూ.1.50 లక్షలు తన సొంత నిధులతో కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ మస్తాన్ బి, పెన్నేరు దామోదర్ రావు, దారా కోటేశ్వరరావు, కొడవటి సురేష్, షేక్ ఇమాంస, వంగూరి భీముడు , బుల్లా రూతు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులకు అవగాహన

ప్రజాశక్తి-మంగళగిరి: మంగళగిరి పట్టణంలో గల అరవింద పాఠశాలలో గురువారం డెమో కార్యక్రమం జరిగింది. ఎస్ ఆర్ పి నుండి 5వ తరగతి వరకు చిన్నారులకు ఎకడమిక్ డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ

పిల్లలతో హాజరై వివిధ సబ్జెక్టుల్లో ఎంతవరకు అభివద్ధి చెందుతున్నారో స్వయంగా పరిశీలించారు. పిల్లలు సంవత్సరమంతా పాల్గొన్న ముఖ్యమైన విద్యా, సహపాఠ్య కార్యక్రమాలను ఈ డెమోలో ప్రదర్శించారు. వారి నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ఉంచి, వారిలో అభివద్ధి చెందిన అవగాహనను తెలియజేశారు. ఈ సందర్భంగా, పాఠశాల చేపట్టిన విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మెరుగుపరిచే యాక్టివిటీల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అరవింద విద్యాసంస్థ డైరెక్టర్ బి ఇంద్రాణి, ప్రిన్సిపల్ సాయి అరవింద్, ఇంచార్జ్ ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి పట్టణంలో గురువారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిషనర్ ఎస్‌కె ఆలీం బాష పర్యటించారు. ఉదయాన్నే మున్సిపల్ కార్యాలయంకు వచ్చిన ఆయన పారిశుధ్య కార్మికుల పని తీరుపై సమీక్షించారు. హాజరు శాతంపై ఆరా తీశారు. అభివద్ధికి నోచుకోని తాడేపల్లి పట్టణంలోని ఒకటో వార్డులో ఉన్న పాత మార్కెట్‌ను పరిశీలించారు. బోసు బొమ్మ సెంటర్లోని వెంకన్న ఇంటి పక్కగా మజీద్ సమీప నుండి బకింగ్ హోమ్ కెనాల్‌లో కలిసే డ్రైనేజీ కాలువను పరిశీలించారు. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ డ్రైనేజీ కట్టడం పూర్తిగా పాడైపోయింది. డ్రైనేజీ నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని, ఎస్టిమేట్ వేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా పట్టణంలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇప్పటి నుండి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట డి ఈ రాము, ఏ ఈ లు అనూష, పవన్, ఇంజనీరింగ్ అధికారులు వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

యూత్ పార్లమెంట్ పోటీలను వినియోగించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక టిజెపిఎస్ కాలేజిలో నిర్వహించనున్న జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. గురువారం కలెక్టరేట్‌లో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఈయూత్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనవచ్చని, ముందుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మై భారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, తరువాత ఒక్క నిమిషం నిడివి కలిగిన 'వాట్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ' అనే అంశంపై వీడియో చేసి మార్చి 9న అర్ధరాత్రి 11-59 గంటల సమయంలోగా మైభారత్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. వీళ్లందరినీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయికి ఎంపికలు ఉంటాయన్నారు. ఐదు జిల్లాల నుండి ఎంపికైన వారికి టిజెపిఎస్ కళాశాల, గుంటూరులో 150 విద్యార్థులకు పోటీ ఉంటుందని తెలిపారు. ఈ జిల్లా స్థాయిలో 'వన్ నేషన్, వన్ ఎలక్షన్ :పేవింగ్ ది వే ఫర్ వికసిత్ భారత్' అనే అంశంపై 3 నిముషాలు మాట్లాడాలన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని యువత వినియోగించుకోవాలని కోరారు. అదనపు వివరాల కోసం డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ (9849854221), కిరణ్మయి దేవిరెడ్డి (9177753393) నంబర్లలో సంప్రదించాలన్నారు.

గుంటూరు సుందరీకరణకు కృషి : కమిషనర్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు: గుంటూరు నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దుకోవడానికి జిఎంసిలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తప్పనిసరిగా డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలన్నారు. పారిశుధ్య పనుల నిర్వహణకు నగరాన్ని మైక్రోపాకెట్స్‌గా విభజించామని, పారిశుధ్య పనుల నిర్వహణ పక్కాగా జరిగేలా సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తమ పరిధిలో రోడ్ల మీద చెత్త కుప్పలు లేకుండా, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయకుండా, డ్రైన్లలో సిల్ట్ ను పూర్తిస్థాయిలో తొలగించటానికి ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్ల నుండి చెత్త సేకరించే సమయంలో వ్యర్ధాలను తడి, పొడిగా విభజించి సిబ్బందికి అందజేసేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్ డి.శ్రీనివాసరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, నోడల్ అధికారులు, ప్రజారోగ్య, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు

నగరంలో వార్డు సచివాలయాల వారీగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్దం చేయాలని, ప్రతిపాదనల మేరకు ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టడానికి వీలు ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ ఏటి అగ్రహారం, నల్లకుంట, పట్నంబజార్, శ్రీనివాసరావు తోట, ఏటుకూరు, బొంతపాడు ప్రాంతాల్లో అబివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన, అంతర్గత రహదారుల్లో ప్యాచ్ వర్క్‌లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఏఈలను ఆదేశించారు. శ్రీనివాసరావుతోట అవుట్ ఫాల్ డ్రైన్‌కి కల్వర్ట్‌ల వద్ద రక్షణ గోడలు నిర్మించాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, డిఈఈలు మధుసూదన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో ఫార్మసీ పితామహుడు ప్రొఫెసర్ మహదేవ లాల్ ష్రాఫ్ జయంతి సందర్భంగా జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో ముఖ్య అతిధులు ష్రాఫ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలో ప్రధమంగా బెనారస్ హిందూ యూనివర్సిటీలో అప్పటి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ మదన్‌మోహన్ మాళవీయ పర్యవేక్షణలో ప్రొఫెసర్ మహదేవలాల్ ష్రాఫ్ బిఎస్సీ ఫార్మసీ కోర్సు ప్రవేశపట్టారని, ఆ తర్వాత రాజస్తాన్‌లోని బిట్స్ పిలానీ, జాదవ్‌పూర్ యూనివర్సిటీలోనూ ఫార్మసీ కోర్సులు ప్రారంభించారన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత డ్రగ్ కంట్రోలర్

డి.హనుమంతరావు మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులు ఔషధ రంగంతోపాటు సౌందర్య సాధనాలు, న్యూట్రసిటికల్స్, ఆయుర్వేద ఔషధాలు తయారీకి చిన్న తరహా పరిశ్రమలు ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ చైర్మన్ డాక్టర్ ఎం.రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషణం, డాక్టర్ రమణ, డాక్టర్ జి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్లతో బలవంతపు కొనుగోళ్లు ఆపాలి:సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రూరల్ మహిళా ఉత్సవ్-2025 పేరుతో సెర్ప్ అధికారులు డ్వాక్రా మహిళలతో బలవంతపు ఆన్లైన్ కొనుగోళ్ళ ఆపివేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, బి.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గురువారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారుల నిర్ణయం వల్ల యానిమేటర్లకు రూ.9 వేల నుండి రూ.14 వేల వరకు అదనపు భారం పడుతుందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేయించి

మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

గిన్నిస్ రికార్డు పొందాలని ఆదుర్దాతో డ్వాక్రా మహిళలను, అప్పులపాలు చేసే విధానాన్ని మానుకోవాలని హితవు పలికారు. ప్రతి యానిమేటరు ప్రతి గ్రూపు నుంచి ముగ్గురు సభ్యులు ఒక్కొక్కరు రూ.100లకు రూపాయలకు తగ్గకుండా ఆన్లైన్ కొనుగోలు చేయాలని నిబంధన పెట్టడం సరికాదన్నారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులు విక్రయించాలనే ఉద్దేశ్యమే రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే సబ్సిడీ ధరలకు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రూ.100లకు కొనుగోలు చేసినా మరో రూ.35లు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు అవుతాయన్నారు. అంతే కాకుండా ఆన్లైన్ కొనుగోళ్లలో డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులే కాకుండా ప్రైవేట్ కంపెనీలు తయారు చేసిన వస్తువులను విక్రయానికి పెట్టడం శోచనీయం అని, ఇది ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు జి.రమణ పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ నియామకాల్లో వివిఐటి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-పెదకాకాని: ప్రముఖ ఐటి సేవల దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ నియామకాల కొరకు ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీతో కలసి ఇంజనీరింగ్ విదార్థినులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక నందు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 88మంది బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరచి ఉద్యోగ నియామకాలు పొందారని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ గురువారం తెలిపారు. గ్రామీణ నేపథ్యం గల బాలికలు అధికంగా ఈ నియామకాలు పొందడం సంతోషం కలిగించిందని అన్నారు. కష్ణ గుంటూరు ప్రాంతీయ పరిధిలో వివిఐటి విద్యార్థులు అధిక నియామకాలు పొందటం విశేషం అని అన్నారు. నియామకాలు పొందిన విద్యార్థినులు 3.6 లక్షల నండి 9.5 లక్షల వార్షిక వేతనం సంస్థ కేటాయించినట్లు తెలిపారు. కళాశాలలోని ప్రతి విద్యార్థిని పరిగణలోనికి తీసుకుని ఉద్యోగ నియామకాలు పొందేవిధంగా తొలి ఏడాది నుండే పరిశ్రమ అవసరాలకు తగట్టు అత్యాధునిక సాంకేతిక అంశాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.అనంతరం నియమకాలు పొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ డా వై. మల్లిఖార్జునరెడ్డి, డీన్ అకడమిక్ డా కె.గిరిబాబు, డీన్ ప్లేస్మెంట్ డా ఎమ్.వి.రఘురామ్, ఉపాధికల్పనా మరియు శిక్షణా విభాగాధిపతి డా యూ.మాధవ్, అధ్యాపకులు అభినందించారు.

బారికేడ్లు అందజేసిన 'కిమ్స్ శిఖర'

ప్రజాశక్తి-గుంటూరు: నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖకు కిమ్స్ శిఖర హాస్పిటల్ 200 ట్రాఫిక్ బారికేడ్స్‌ను ఓల్డ్ గుంటూరు ట్రాఫిక్ పోలీసులకు అప్పగించారు. కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని, కిమ్స్ శిఖర హాస్పిటల్ సిఓఓ సుధాకర్ బారికేడ్స్‌ను ట్రాఫిక్ డీఎస్పీ రమేష్, ట్రాఫిక్ సిఐ అశోక్ నేతత్వంలో అందజేశారు. మల్టీస్పెషాలిటీ కేర్ హాస్పిటల్‌గా సేవలందిస్తున్న కిమ్స్ శిఖర సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయమని ట్రాఫిక్ పోలీసులు కతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ ఫలితాల్లో శ్రీమేధ, కెరీర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు: ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ప్రకటించిన 2024-25 డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో శ్రీమేధ, కెరీర్ డిగ్రీ కాలేజి విద్యార్థులు యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారని సంస్థ డైరెక్టర్లు శేషసాయిబాబు, సిఎ నందకిషోర్ తెలియజేశారు. బి.కాం జనరల్ విభాగంలో పాలక్‌జైన్ 550 మార్కులకు 493, ఫలక్‌జైన్ 483, కె.దినేష్ 467, జి.దివ్యతేజస్వి 465, సిహెచ్.ఆకాష్ 462 మార్కులు సాధించినట్లు తెలిపారు. బి.కాం కంప్యూటర్స్‌లో ఎస్.ఆదిత్య వర్ధన్ 550 మార్కులకుగాను 438, లక్షిత జైన్ 424, ఎస్.ధనుష్‌కుమార్‌రెడ్డి 411, ఎస్.అంకమ్మరావు 408, జి.ఆనంద్ 400 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయా విద్యార్థులను అభినందించారు.

రేపు 'ఆర్‌విఆర్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి వార్షికోత్సవ వేడుకలు ఈనెల 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల 40 ఏళ్ల మైలురాయిని చేరుకుందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఇన్ఫోసిస్ డిఎం సురేష్ నర్రా, సినీ గేయ రచయిత, నేపథ్య గాయకులు, ఆస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ కె.చంద్రబోస్, పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అర్హులైన 317 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.20వేల చొప్పున రూ.63.40 లక్షలు స్కాలర్‌షిప్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

వితంతు పింఛనుకు అవకాశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ఎత్తివేసిన నేపథ్యంలో కోడ్ అమలుకు ముందు లేదా కోడ్ అమల్లో ఉన్న నెలలో పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు ఇచ్చే స్పౌజ్ పెన్షన్‌కు ఆప్షన్ ఓపెన్ అయిందని పథక సంచాలకులు కె.హీరాలాల్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డెత్ సర్టిఫికెట్, భార్య ఆధార్ కార్డు జిరాక్స్‌తో గ్రామ వార్డు సచివాలయాల్లో వెల్ఫేర్ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈనెల 15లోపు దరఖాస్తులను ఎంపిడిఓ/ఎంసి వారి స్థాయిలో ఆమోదం పొందితే వచ్చే నెల మొదటి తేదీన రూ.4 వేలు పెన్షన్ ఇస్తామన్నారు.

9న డ్రామా జూనియర్స్ ఆడిషన్స్

ప్రజాశక్తి-గుంటూరు : తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 8 ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 9న విజయవాడ, గాంధీనగర్, హోటల్ ఐలాపురంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 3 గంటల వరకూ ఆడిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4-12 ఏళ్ల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది చక్కని అవకాశమని, నటన, డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్‌లో ప్రవేశం ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, వివరాలకు 90325 81717 నంబర్‌లో సంప్రదించాలన్నారు.